అల్పుడు!?

వసుంధర

సమయం—మిట్టమధ్యాహ్నం రెండు గంటలు.

కుసుమ మంచి నిద్రలో వుంది.

ఆ సమయంలో ఎవరో యింటి తలుపులు తట్టారు. ఆమెకో పట్టాన మెలకువ రాలేదు. మెలకువ వచ్చేక విసుగ్గా లేచి టైము చూసుకుంది.

ఇంకా భర్త వచ్చే టైము కాలేదు.

"ఇప్పు డెవరొచ్చారు చెప్మా!" అనుకుంటూ చిరాగ్గా వెళ్ళి తలుపుతీసింది. ఉన్నపళంగా లోపలకు జొరబడి తలుపులు వేశా డో యువకుడు.

"ఎవర్నువ్వు?" అంది కుసుమ కంగారుగా. ప్రశ్న అడిగాకనే అతడి నామె చూసింది.

చామనచాయ రంగు. అయిదడుగుల ఆరంగుళాల పొడవు. సన్నగా నాజూగ్గా ఉన్న ఆ యువకుడి చేతిలో అడుగు పొడవున్న కత్తి కూడా ఉంది.

"నా పేరు విజయ్—" అన్నాడా యువకుడు.

"ఎందుకొచ్చావిక్కడికి?" అంది కుసుమ.

"నీ కోసం...."

"నాతో నీకేం పని?"

"చాలా రోజులుగా నిన్ను చూస్తున్నాను. ఎప్పుడూ నీ భర్త నీ పక్కనే ఉంటున్నాడు. నాకు నీమీద మనసయింది. ఇలా వచ్చాను—" అన్నాడు విజయ్.

అతడలా మాట్లాడేసరికి కుసుమ కేం చేయాలో తెలియలేదు. అతడి కేం బదులివ్వాలో కూడా తెలియలేదు.

"భయపడకు. నేనిలా వచ్చినట్లు నీ భర్తకు తెలియదు. ఇక్కడ కాసేపుండి వెళ్ళిపోతాను. అంతే!" అన్నాడు విజయ్.

"కాస్త మర్యాదగా మాట్లాడు...." అంది కుసుమ.

"నీ యింటికి అతిథిగా వచ్చాను. మర్యాదలు పొందవలసింది నేను...." అన్నాడు విజయ్.

"నువ్వు అతిథివి కావు...." అంది కుసుమ.

"నా చేతిలోని కత్తిని చూసి మళ్ళీ ఆ మాట అను...." అన్నాడు విజయ్.

కుసుమ భయంగా అతడి చేతిలోని కత్తివంక చూసి—"అంటే?" అంది.

"నీకు మానప్రాణాల్లో ఏది ముఖ్యమో త్వరగా తేల్చుకో. నాకు అసహనం ఎక్కువ. నేను చెప్పినట్లు విని నాకు సహకరించావా సరేసరి. అరిచినా అల్లరిచేసినా నా కత్తి సూటిగా నీ గుండెల్లో దిగుతుంది...." అన్నాడు విజయ్.

"ప్లీజ్! నన్ను బెదిరించకు.... వెళ్ళిపో.." అంది కుసుమ.

"వెడతాను. కానీ అప్పుడే కాదు...."

కుసుమకు మాట రాలేదు. అతడివైపే అలా చూస్తూండిపోయింది.

"మాట్లాడవేం?" అన్నాడు విజయ్.

"ఏం మాట్లాడను? నిన్ను చూస్తేనే భయం వేస్తోంది...."

"అయితే నే నడిగిన ప్రశ్నలకు బదులు చెప్పు...."

కుసుమ పెదవి కదపకుండా అతడివంకే చూస్తోంది. అడిగినవాటికి బదులిస్తా నన్నట్లు చూస్తున్నాయామె కళ్ళు.

"ఇంట్లో కుళాయిలో నీళ్ళు ఎప్పుడు వస్తాయి?"

"ఇరవై నాలుగు గంటలూ నీళ్ళొస్తాయి మాకు...." అంది కుసుమ.

"అయితే స్నానాల గది యెక్కడ?"

"అటు— ...." అంది కుసుమ.

"అటే పద...." అంటూ అతడామె ననుసరించాడు.

స్నానాల గది విశాలంగానే ఉంది. కుళాయి, వాష్ బేసిన్, షవరు కూడా వున్నాయి. నేలమీద రెండు ఇనుప బకెట్లు, ఒక ప్లాస్టిక్ బకెట్టు—ఉన్నాయి.

అతడామెను గదిలో ఒక మూల నిలబడమన్నాడు. బకెట్లు తీసి గది బయట ఉంచమన్నాడు.

"ఇప్పుడు గది మరింత విశాలంగా ఉంది కదూ!" అన్నాడతడు.

ఆమె బదులివ్వలేదు.

"నువ్విలా మౌనంగా ఉంటే నా కత్తి నిన్ను మాట్లాడించాల్సొస్తుంది—"

6

"నిన్ను చూస్తూంటే నాకు భయం వేస్తోంది...."
అంది కుసుమ.

"నాకు నీ భయంతో నిమిత్తంలేదు. నా మాట వినకుంటే మాత్రం నా ప్రవర్తన చాలా భయంకరంగా ఉంటుంది...."

"ఏం చేస్తావ్?"

"ఒకమ్మాయికి చర్మం వలిచేశాను. ఇంకో అమ్మాయికి కాలివేళ్ళు, చేతివేళ్ళు, ముక్కు, చెవులు కోసేశాను. ఇంకో అమ్మాయికి...."

"చెప్పొద్దు...." అంది కుసుమ.

"అడిగావని చెప్పాను కానీ ఇవి చెప్పడం నాకూ యిష్టం లేదు. నువ్వు బుద్ధిమంతురాలివి...." అన్నాడు విజయ్.

అవునన్నట్లు తలూపింది కుసుమ.

"బుద్ధిమంతురాలేం చేస్తుందో చెప్పనా?" అన్నాడు విజయ్.

తలూపింది కుసుమ.

"బుద్ధిగా షవర్ క్రింద నిలబడి స్నానం చేస్తుంది...."

కుసుమ కళ్ళలో మళ్ళీ భయం.

"వెళ్ళు...." గద్దించాడు విజయ్. కత్తి ఉన్న అతడి చేయి కాసేపు గాలిలో హెచ్చరికలు చేసింది.

కుసుమ చటుక్కున షవర్ క్రింద నిలబడింది.

"ఆగు...." అన్నాడు విజయ్—"బుద్ధిమంతులు వంటిమీది బట్టపై ఒక్క నీటిచుక్క పడకుండా—కేవలం వళ్ళు మాత్రమే తడిసేలా స్నానం చేస్తారు...."

"అంటే?"

"నువ్వు కూడా బుద్ధిగా స్నానం చేయి...."

అతడి ఉద్దేశ్యమామె కర్థమయింది. కానీ కదలలేదు.

"మానమో, ప్రాణమో — యేదో ఒకటే మిగులుతుంది నీకు. ఆలోచించుకో. ఎక్కువ వ్యవధిలేదు...."

కుసుమ అతడివంక భయం భయంగా చూసి-"ప్లీజ్-నన్నిలా బాధించకు...." అంది.

"పోనీ — నీ శరీరం నుంచి బొట్టు బొట్టుగా రక్తాన్ని చిందించి బాధించనా?" అన్నాడు విజయ్.

కుసుమ మాట్లాడలేదు.

"హరీయప్!" అన్నాడు విజయ్. అప్పుడతడి గొంతులో క్రూరత్వం ధ్వనించింది.

"మానమో, ప్రాణమో...." కుసుమ ఆలోచిస్తోంది. ఆమెకు ప్రాణభయం వుంది. ప్రాణాలంటే యెంతో తీపి వుంది. జీవితంమీద యెన్నో ఆశలున్నాయి. కానీ ఇప్పుడు మానభంగం జరిగితే అవన్నీ మిగుల్తాయా?

"హరీయప్...." అంటూ అతడామెను సమీపించాడు.

"దూరంగా వుండు. నేను స్నానం చేస్తాను...." అందామె.

అతడు దూరంగా వెళ్ళాడు. ఆమె అతడు కోరిన విధంగా షవర్ క్రింద స్నానం చేసింది. అతడు వినోదించాడు. ఆమెకు సిగ్గుతో చచ్చిపోయినట్లయింది. కానీ అలా చేయకపోతే తనే చచ్చిపోతుంది.

"షవర్ కట్టేయ్...." అన్నాడతడు.

ఆమె షవర్ కట్టేసింది.

"మీ యింట్లోది మంచి సబ్బు. నీ వళ్ళు దూరానికే ఘుమఘుమలాడుతోందిప్పుడు...." అంటూ అతడామెను సమీపించాడు.

"దగ్గరకు రాకు...." అందామె.

"నిన్ను స్నానం చేయమన్నది మూరంగా వుండడానికా? విడిపించుకు నే ప్రయత్నం చేశావంటే నిన్ను పాడిచేస్తాను" అంటూ అతడామె చేయి పట్టుకున్నాడు.

ఆమె విడిపించుకోలేదు.

"ఇప్పుడే స్నానంచేసినా నీ వళ్ళు వేడిగా వుంది—" అన్నాడతడు.

"నాకు భయంగా వుంది."

"భయమెందుకు?"

"నిన్ను చూస్తే...."

"నన్ను చూడక తప్పదు నీకు. ఇప్పుడు తిన్నగా బెడ్రూంకి దారి చూపించు—" అన్నాడతడు.

వేరే దారిలేదని ఆమెకు తెలుసు. ఇద్దరూ బెడ్రూం లోకి నడిచారు.

"బ్యూటిఫుల్ బెడ్!" అన్నాడతడు.

అప్పుడు చూసింది కుసుమ.

మంచానికి వెనుకగా డ్రెస్సింగ్ టేబిల్. డ్రెస్సింగ్ టేబిల్ మీద ఇనుపగూటం. నిన్న రాత్రి భర్తతో ఏవో కబుర్లు చెబుతూ అక్కడే ఆమాన్దస్తాలో కూరపొడి కొట్టుకుంది కుసుమ. ఆ తర్వాత గూటంతీసి డ్రెస్సింగ్ టేబిల్ మీద పెట్టి అక్కడే మర్చిపోయింది. ఇప్పటికీ ఆ గూటం అక్కడే వుంది.

చాలా బరువుగా వుంటుందా గూటం.

విజయ్ మంచాన్ని చూస్తున్నాడు. కుసుమ గూటాన్ని చూస్తోంది.

అప్పుడు విజయ్ గది తలుపులు వేశాడు.

"ఈ గదిలో యిప్పుడు నువ్వూ, నేనూ ..." అన్నా

డతడు.

కుసుమ మాత్రం గదిలోవున్న గూటం గురించి కూడా ఆలోచిస్తోంది.

అతడామెను మంచంవరకూ నడిపించాడు. తను మంచంమీద కూర్చుని—"నువ్వూ కూర్చో!" అన్నాడు.

కుసుమ అతడి పక్కగా కూర్చుంది. అతడామె శరీరాన్ని తడుముతున్నాడు. ఆమెకు వళ్ళంతా తేళ్ళూ, జెర్రిలూ పాకుతున్నట్లుంది. ఆమె ఊహల్లో గూటం మెదుల్తోంది.

"నువ్వు చాలా అందగత్తెవు...." అన్నాడతడు.

ఆమె మాట్లాడలేదు.

అతడు మంచంమీదకు ఒంగి ఆమెను లాగాడు.

ఇద్దరూ పక్క-పక్కగా పడుకున్నారు.

"ఉండు—" అందామె అతణ్ని వదిలించుకుందుకు ప్రయత్నిస్తూ.

"నేను నిన్ను వదలను...."

"స్నానం చేశాక బొట్టు పెట్టుకోవాలి...." అందామె.

అప్పుడతడామె ముఖం చూశాడు. బొట్టులేక ఆమె ముఖం కళావిహీనంగా వున్నట్లనిపించింది.

"సరే—కానీ నిన్ను వదలను...." అన్నాడతడు.

ఆమె లేచి నిలబడింది.

అంతవరకూ ఒక చేతిలో వున్న కత్తిని పక్కగా పెట్టి—రెండు చేతులతోటీ ఆమె నడుం గట్టిగా పట్టుకుని "త్వరగా బొట్టు పెట్టుకో" అన్నాడతడు.

ఆమె డ్రెస్సింగ్ టేబిల్ వైపు వంగింది. ఆమె తిలకం తీస్తున్నదని అతడనుకున్నాడు .... ఆమె నడుం తన

చేతుల్లో వున్నదని అతడి ధైర్యం. అతడికామె స్వర్గ ఊహాలోకాలను చూపిస్తోంది.

అదే కుసుమ అవకాశంగా తీసుకుంది.

ఆమె గూటాన్ని నెమ్మదిగా తీసింది. తర్వాత ఒక్క క్షణం మనసు చిక్కబట్టుకుంది. తనేం తీసినదీ అతడు చూడలేదని ధృవపర్చుకుంది. అతిదూహించని వేగంతో వెనక్కి తిరిగి శాయశక్తులా ఆ గూటంతో బలంగా అతడి తలమీద మోదింది.

విజయ్ గావుకేక పెట్టాడు. అంతే!

మరి మాట్లాడలేదు.

కుసుమ అతడివంక చూడలేదు. ఒక్క ఉదుటున గదిలోంచి బయటపడి తలుపులు వేసి గడియ పెట్టి— బాత్రూంలోకి పరుగెట్టి చకచకా బట్టలు వేసుకుంది.

అయినా వెంటనే మామూలు మనిషి కాలేక పోయింది.

ఆయాసం, ఆరాటం — అన్నీ తగ్గేక ఆమె బుర్ర పని చేయడం మొదలెట్టింది.

అతడిప్పుడు గదిలో ఏం చేస్తున్నాడు? కాలుగాలిన పిల్లి లా తిరుగుతున్నాడా లేక దెబ్బ గట్టిగా తగిలి స్పృహ తప్పిందా?

లేక ....

అతడు చచ్చిపోయాడా?

ఈ ఆలోచన రాగానే ఆమె శరీరం నిలువెల్లా వణికింది.

అతడు చనిపోయి ఉంటే?

అది హత్య అవుతుంది. తను హంతకురాలు అవుతుంది.

"ఇప్పుడు త నేం చేయాలి-?" ఇదే ఆలోచన కుసుమ మనసులో తిరుగుతోంది.

తను పడకగదిలో వున్నాడతడు. దెబ్బతిన్న పులిలా తిరుగుతూంటాడతడు. తలుపు తీ య గా నే పులిలా గే మీదకు దిగవచ్చు.

చివరకు కుసుమ ఒక నిర్ణయానికి వచ్చింది. వాళ్ళింటికి నాలుగిళ్ళవతల గోవిందరావిల్లుంది. వాళ్ళింట్లో ఫోనుంది. అక్కణ్నించి భర్తకు ఫోన్ చేయాలి.

కుసుమ ఇంటికి తాళం వేయాలి. తాళంకప్ప, చెవి పడకగదిలో వుండిపోయాయి. బయటకు వెళ్ళాలంటే ఎలా?

ఆమె కాసేపు అసహనంగా అటూ యిటూ తిరిగింది.

పక్కింటి వాళ్ళను పిలిచి విషయం చెబితే?

నలుగురూ వచ్చి తనకు సాయం చేస్తారు. విజయ్ సులభంగా పట్టుబడిపోతాడు. కానీ విజయ్ చనిపోయి వుంటే?

తను హత్య చేసింది. ఆ విషయం అందరకూ తెలుస్తుంది. కారణం యేమైనా ముందు పోలీసులు తన్ని రెస్టు చేస్తారు. అటుపైన న్యాయస్థానం ... బోనులో తను ముద్దాయిగా....లాయర్ల ప్రశ్నలు....

తన బ్రతుకు చర్చా విషయం నలుగురికీ....

చివరకు తన కురిశిక్ష పడినా పడవచ్చు.

అందుకే నలుగురినీ పిలవకూడదు. భర్త వచ్చేవరకూ ఆగాలి.

కానీ ఒక వేళ విజయ్‌కు దెబ్బ బలంగా తగిలి స్పృహ మాత్రం పోయి వుంటే? వెంటనే వైద్యం జరక్కపోతే ప్రాణంపోయే లాగుంటే?

విజయ్ బ్రతికితే తను హంతకురాలు కాదు. తనకే యిబ్బందీ వుండదు.

కానీ విజయ్ బ్రతికితే తనమీద పగబడతాడు. ఏ పగా లేకుండానే తన ననుభవించాలనుకున్నవాడు— పగబడితే తన్ను వదుల్తాడా?

విజయ్ బ్రతకాలా—బ్రతక్కూడదా?

కుసుమకేమీ తోచడంలేదు. కానీ పడకగది తలుపు తీయడానికి మాత్రం భయపడుతోంది.

“ఇలా కూర్చుని లాభంలేదు. ఇంట్లో యెవ్వరూ లేరనుకుని మామూలుగా పనులు చేసుకోవడం మంచిది” అనుకుంది కుసుమ.

అప్పుడు టైము నాలుగున్నరయింది. భర్త యింటికి వచ్చేసరికి హాఫు తక్కువ ఆరవుతుంది. ఈలోగా టిఫినూ అవీ సిద్ధం చేయాలి.

ఒకవిధంగా కుసుమకు సంతోషంగా కూడా వుంది.

తను గొప్ప ప్రమాదం నుంచి తప్పించుకుంది. తన కిక యే దారీ లేదనుకున్న సమయంలో ఇనుపగూటం తన్ను రక్షించింది. విజయ్ ప్రాణాలు పోవచ్చు. తను హంతకురాలు కావచ్చు. కానీ తన శీలాన్ని కాపాడుకుంది.

కుసుమ వంటింటి వైపు నడవాలనుకుంటూండగా మళ్ళీ వీధి తలుపు యెవరో కొట్టారు.

భర్త వచ్చాడేమో!

కుసుమ పరుగులాంటి నడకతో గుమ్మం వద్దకు పరుగెత్తి అక్కడ చటుక్కున ఆగిపోయింది.

వచ్చినవెవరో?

మళ్ళీ విజయ్‌లాంటి మరో ఆగంతకుడైతే....

విజయ్ ఎంత సులభంగా యింట్లో ప్రవేశించాడు!

యెంత సులభంగా తన్ను లొంగదీసుకోబోయాడు!

తను పరమపవిత్రంగా భావించే శీలాన్ని హరించడం పరాయి పురుషుడికి కష్టంకాదు. కాస్త తెగువ వుండాలంతే!

తలుపు మళ్ళీ చప్పుడయింది.

"ఎవరు?" అంది కుసుమ.

"నేను రాముని ఆంటీ!"

కుసుమ ఆ స్వరాన్ని గుర్తుపట్టింది. రాము గోవిందరావుగారబ్బాయి. వాడికి పదేళ్ళు.

తటపటాయించకుండా తలుపు తీసిందామె.

రాము చొరవగా లోపలకు రాబోయాడు.

వాడెక్కడ బెడ్రూంవైపు వెడతాడోనని ఆమెకు భయంవేసి—"ఏమిటీ—ఈ వేళప్పుడు వచ్చావు...." అంది.

"అంకుల్ కీవేళ ఆఫీసు పనుందిట. వచ్చేసరికి రాత్రి పదిగంటలు కావచ్చుట. ఇప్పుడే ఫోన్ చేసి చెప్పారు" అన్నాడు రాము.

కుసుమ హతాశురాలై—"కాసేపు నువ్విక్కడుంటావా? నేను వెళ్ళి అంకుల్ తో మాట్లాడతాను...." అంది.

"వాళ్ళాఫీసులో ఫోన్ పనిచేయటంలేదుట. అంకుల్ వేరే చోట్నించి ఫోన్ చేశారు. మిమ్మల్ని ఫోన్ చేయొద్దన్నారు ..." అన్నాడు రాము.

"అన్నీ యిలాంటప్పుడే వస్తాయి...." అనుకుంది కుసుమ. భర్త యిలా ఆలస్యంగా రావడం ఆమెకు కొత్త కాదు. కానీ ఈ పూట అతడు రోజూకంటె ముందుగా వస్తే బాగుండునని కోరుకుందామె.

ఇంట్లో రాక్షసుడి కన్న ప్రమాదకరమైన మనిషి వున్నాడు, లేదా ప్రాణంలేని శవం వుంది. రాత్రి పదింటి వరకూ పడకగదిలోకి వెళ్ళకుండా కాలక్షేపం చేయాలి తను. ఈలోగా ఆ రాక్షసుడు బలం పుంజుకొని తలుపులు బద్దలుకొట్టి బయటకు వస్తే?

"ఆంటీ — చైనీస్ చక్కర్ ఆడుకుందామా?" అన్నాడు రాము.

"ఊఁ" అంది కుసుమ. కాసేపా కుర్రాడితో ఆటలో పడితే ఈ గొడవంతా మర్చిపోవచ్చు.

రాము చైనీస్ చక్కర్ బాగా ఆడతాడు. అందులోనూ పెద్దవాళ్ళ నోడించడం వాడికి సరదా. అంతవరకూ వాడు కుసుమతో మూడుసార్లా గేమ్ ఆడాడు. మొదటి రెండుసార్లూ కుసుమ వాడినోడించింది. మూడో సారి వాడు నెగ్గాడు.

"ఆంటీ—మీ సులువు నాకు తెలిసిపోయింది. ఇక మీదట మిమ్మల్ని సులభంగా ఓడించేయగలను...." అన్నాడు రాము అప్పుడు.

ఆ తర్వాత వాళ్ళకు మళ్ళీ ఆదే అవకాశం రాలేదు. కుసుమ కా విషయమై పెద్ద పట్టింపులేదు. రాము మాత్రం మంచి పట్టుదలగా ఉన్నాడు.

ఆట విషయంలో చిన్న పిల్లవాడైనా కుసుమ వాడి నంతగా నిరుత్సాహపరచదు. ఆమె రామును ఒక స్నేహితుడిలా చేసుంది. ఎందుకంటే యెక్కణ్ణించేనా యెవరైనా ఫోన్ చేస్తే ఆ కబురు వెంటనే వచ్చి చెబుతాడు వాడు. కుసుమ యిల్లంటే వాడికి గొప్ప ఆకర్షణ వుంది. ఆ ఆకర్షణను కాపాడుకుంటుందామె.

"బోర్డు తీసుకురానా?" అన్నాడు వాడుత్సాహంగా.

ఆమె జవాబిచ్చేలోగా వాడు బెడ్రూంవైపు దారి తీశాడు.

"వద్దు. ఆగు...." అంది కుసుమ.

చైనీస్ చక్కర్ బోర్డు బెడ్రూంలో వుంది. రాముకా విషయం తెలుసు. కానీ యిప్పుడా బోర్డెలా తెచ్చేది?

గదిలో మంచంమీద విజయ్ పడి వుంటాడు.

అతడు మంచంమీదే పడివున్నాడో.... లేచి తిరుగుతున్నాడో....

కానీ గదిలో యెక్కడా అలికిడిలేదు. అతడంత నిశ్శబ్దంగా యెందుకున్నాడు?

క్రూర జంతువులకు ఓర్పెక్కువ. తను కొట్టదలచిన లేడికోసం యెంతో ఓర్పుగా ఎదురుచూస్తుంది పులి. అదే విధంగా పొంచి వున్నాడేమో అతడు....

"ఏమయింది ఆంటీ?" అన్నాడు రాము.

"చెప్పడం మర్చిపోయాను. నేను బయటకు వెళ్లాలి. మా తాళంకప్ప పాడైపోయింది. ఒక్కసారి మీ అమ్మగారి నడిగి తాళం తెచ్చి పెడతావా?" అంది కుసుమ.

"ఏం పని ఆంటీ?" అన్నాడు రాము నిరుత్సాహంలో కుతూహలాన్ని మిళితం చేస్తూ.

"చాలా అర్జంటు పని...." అన్నాక కుసుమకు గుర్తొచ్చింది. ఆ గదిలోనే పర్సుకూడా వుండిపోయింది. డబ్బంతా పర్సులోనే వుంది.

"సరే—ఆంటీ...." అని వెళ్ళబోతున్న రామునామె మళ్ళీ ఆగమని — "మీ అమ్మగారి నడిగి ఓ యిరవై రూపాయలు కూడా తెచ్చి పెట్టు. రేపుదయానికల్లా యిచ్చేస్తాను...." అంది కుసుమ.

రాముకంతా తమాషాగా వుంది. వాడు నాలుగడుగులు వేసి మళ్ళీ ఆగి — "ఇంకా యేమైనా చెబుతారా ఆంటీ!" అన్నాడు.

"అన్నట్లు — ఇంకో తాళంకప్ప కూడా వుంటే పట్టుకురా!" అంది కుసుమ. పడకగదిలో విజయ్‌నలా వదిలి వెళ్ళడం ఇంటి భద్రతకు ప్రమాదమని ఆమెకు అనిపించింది. అతడి గదికి బయట తాళం పెడితే కొంతలో కొంత మేలనిపించిందామెకు.

"మా యింట్లో నాలుగు తాళంకప్పలున్నాయి. ఇంకేమైనా కావాలా ఆంటీ?" అనడిగాడు రాము.

"అక్కర్లేదు. త్వరగా వెళ్ళిరా — ...." అంది కుసుమ.

రాము పరుగున వెళ్ళిపోయాడు.

ఎందుకైనా మంచిదని వెంటనే తలుపులు వేసిందామె. తలుపిలా వేసి అలా కుర్చీలో కూర్చుందో లేదో మళ్ళీ యెవరో తలుపు తట్టారు.

"రాము అప్పుడే వచ్చేశాడా?" అనుకుంటూ తలుపు తీసిందామె.

ఎదురుగా ఇద్దరు మనుషులు కనిపించారు. వాళ్ళెవరో ఆమెకు తెలియదు. వారిలో ఒకడు ఆరడుగుల యెత్తు మనిషి. పొడవుకు తగ్గ లావున్నాడు. రెండోవాడు పొట్టిగా లావుగా వున్నాడు. ఇద్దరూ కూడా చూడ్డానికి మర్యాదస్తుల్లాగే వున్నారు.

"కుసుమ మీరే కదూ?" అన్నాడు పొడవాటి వ్యక్తి.

"ఊఁ" అంది కుసుమ.

"నా పేరు సుధీర్ ...." అన్నాడతడు.

అయితే యేమిటన్నట్లు చూసిందామె. సుధీర్ ఆ

చూపుల కర్థం తెలిసినవాడిలా—"విజయ్ నా తమ్ముడు" అన్నాడు.

విజయ్ పేరు వింటూనే వులిక్కిపడింది కుసుమ. విజయ్ గురించి తనకు తెలిసినట్లితడికెలా తెలుసు?

"విజయ్ ఎవరు?"

"విజయ్ ఇక్కడకు వచ్చాడని నాకు తెలుసు...." అన్నాడతడు మళ్ళీ.

"విజయ్ యెవరో నాకు తెలియదు...." అంది కుసుమ మళ్ళీ.

"సరే—మీ మాటే నిజమనుకుందాం—విజయ్ మీ యింట్లో వున్నాడో లేదో చూసి వెళ్ళిపోతాను...." అన్నాడతడు.

"విజయ్ ఈ యింట్లో ఎందుకుంటాడు?"

"తర్వాత చెలుతాను. విజయ్‌ను ముందు చూడాలి."

"ఈ యింట్లో నేను తప్ప ఎవ్వరూ లేరు .."

సుధీర్ లోపలకు దూసుకొని వచ్చాడు. అతడి వెనకనే లావుపాటి వ్యక్తి వచ్చి తలుపులు వేశాడు. అతడి చేతిలో పెద్ద బ్యాగొకటి వుంది.

"ఎవరు మీరు? ఏమిటీ జబర్దస్తీ!" అంది కుసుమ. కోపం తెచ్చుకోవాలని ప్రయత్నించినప్పటికీ ఆమె గొంతులో భయం, కంగారు మాత్రమే ధ్వనిస్తున్నాయి.

"మిసెస్ కుసుమా! భయపడకండి. మేము మీకు ప్రమాదం తలపెట్టలేదు. మేము చెడ్డవాళ్ళం కాదు...." అన్నాడు సుధీర్.

"మరైతే ఇలా బలవంతంగా పరాయిళ్ళల్లో దూరుతున్నారేం?"

"విజయ్‌కోసం ..." అని — "డాక్టర్! మీ రీమె పక్కనే ఉండండి. నేను ఇల్లు సోదా చేస్తాను...." అన్నాడు సుధీర్.

"సోదా అవసరంలేదు. అతడా గదిలో వున్నాడు" అంటూ బెడ్రూంవైపు చూపించింది కుసుమ.

"మీరూ మాతో పాటు రండి...." అన్నాడు సుధీర్. అది మనవిలా లేదు. ఆజ్ఞలా వుంది.

ముగ్గురూ కుసుమ పడకగదిలోకి వెళ్ళారు.

మంచంమీద ఇంకా అలాగే పడివున్నాడు విజయ్. రక్తం మొహంమీదకు కారినట్లుంది. ఎండి చారికలా వుంది.

తను కొట్టేక విజయ్ ముఖం చూడడం కుసుమకదే ప్రథమం. చూడలేక ముఖం పక్కకు తిప్పుకుందామె.

"విజయ్...." అంటూ అతడిని సమీపించాడు సుధీర్. పొట్టిగా లావుగా వున్న వ్యక్తి వేగంగా విజయ్‌ని సమీపించి నాడి చూసి—"ఇంకా ప్రాణం పోలేదు...." అన్నాడు.

"డాక్టర్ .... విజయ్‌ను రక్షించడం సాధ్యపడుతుందా?" అన్నాడు సుధీర్ ఆత్రుతగా.

"ప్రయత్నిస్తాను. కానీ కష్టం...." అన్నాడు డాక్టర్.

సుధీర్ కుసుమవంక తిరిగి—"తప్పెవరిదైనా విజయ్‌కేమైనా అయితే నీ ప్రాణాలు దక్కవు..." అన్నాడు.

అప్పుడు సుధీర్ కళ్ళలోని ఎరుపును చూసి భయపడింది కుసుమ.

"ఎవరు మీరు? విజయ్ ఇక్కడిలా పడివుంటాడని మీకు ముందే ఎలా తెలుసు?" అనడిగింది కుసుమ.

"అన్నీ తర్వాత చెబుతాను...." అన్నాడు సుధీర్.

"విజయ్ ఇక్కడికొచ్చి ఏం చేయబోయాడో తెలుసా?"

"కాసేపు మాట్లాడకు...." అన్నాడు సుధీర్.

"మిష్టర్ సుధీర్!" అన్నాడు డాక్టర్—"విజయ్ కేమీ ప్రమాదం లేకుండా నా సర్వశక్తులూ వినియోగిస్తాను. సరంజామా అంతా బ్యాగులోనే వుంది. కొంత ప్రథమ చికిత్స జరిగేక మనం ఇతణ్ని నర్సింగ్ హోమ్కు మార్చొచ్చు...."

"హోప్సున్నాయంటారా?" అన్నాడు సుధీర్.

"ఉన్నాయి...." అన్నాడు డాక్టర్ — "కానీ నువ్వు రాత్రి పదిగంటలవరకూ విజయ్ దరిదాపులకు రావద్దు...."

"ఎందుకని?"

"నీ ఆదుర్దాతో నాకు నిమిత్తముండదు...."

"సరే—ఏం చేయను?"

"ఏం చేస్తావో నీ యిష్టం.... కానీ పదింటికి నర్సింగ్ హోంకు రా...."

పదినిమిషాలపాటు డాక్టర్ విజయ్కు ప్రథమ చికిత్స చేశాడు. తర్వాత సుధీర్, అతడు కలిసి విజయ్ను బయటకు మోసుకుని వెళ్ళారు. బయట కారొకటి సిద్ధంగా వుంది. అందులో డ్రైవర్ కాక ఇద్దరు మనుషులున్నారు.

విజయ్ని కారు వెనుక సీట్లో పడుకోబెట్టారు. డాక్టరు కారెక్కి ముందు సీట్లో కూర్చున్నాడు. ఇద్దరు మనుషులూ వెనుక సీట్లలో విజయ్ కిబ్బంది లేకుండా కూర్చున్నారు. కారు వెళ్ళిపోయింది.

"నువ్వు కూడా బయటకు రా. మనిద్దరం కలిసి కాసేపు ఎక్కడైనా తిరుగుదాం....—" అన్నాడు సుధీర్.

"నా భర్త వచ్చే వేళవుతోంది—" అందామె—భర్త రాడని తెలిసినప్పటికీ అతణ్నించి తప్పించుకునేందుకు.

"వంకలు పెట్టకు. నేను చెప్పినట్లు వినితీరాల్సిందే. ముందే చెప్పాను నేను ప్రమాదకరమైన మనిషిని కానని. నేను నీకే అపకారం తలపెట్టను. నిన్ను తాకనుకూడా తాకను. కానీ నువ్వు నాతో బయటకు రావాలి. అందుకొప్పుకోవూ— నేనప్పుడు నిజంగా నీకు ప్రమాదకరంగా తయారవుతాను...." అన్నాడు సుధీర్.

అతడి హెచ్చరికలో నిజాయితీ వుంది. కుసుమ ఇంట్లోకి వెళ్ళి తలుపులన్నీ జాగ్రత్తగా వేసి పర్సు తీసుకుని బయటకు వచ్చి తలుపులకు తాళం వేసింది.

అప్పుడు వచ్చాడు రాము.

"ఆంటీ—రెండో తాళం ఓ పట్టాన కనపడలేదు. ఆ తర్వాత అమ్మ పర్సెక్కడో పెట్టి మర్చిపోయింది, అది దొరకడానికింకా కాసేపు పట్టింది—" అన్నాడు రాము ఆయాసంతో వగర్చుతూ.

"చాలా థాంక్స్ — కానీ మా తాళంకప్ప బాగుపడింది. నాకిప్పుడు డబ్బులూ అక్కర్లేదు ..." అంది కుసుమ సుధీర్ వైపు నడుస్తూ.

"ఆ అంకులెవరు ఆంటీ?" అన్నాడు రాము కుతూహలంగా.

కుసుమకేం చెప్పాలో తెలియలేదు. అయితే ఆ ప్రశ్న సుధీర్ కూడా విన్నాడు. అతడు వెంటనే—

"మీ కుసుమ ఆంటీకి నేను పెద్దన్నయ్యని...." అన్నాడు కాస్త కటిగానే.

ఆ జవాబు రాము ఒక్కడికే కాదు. ఆ యింటి ముందేం జరుగుతోందో అన్న కుతూహలంతో చాటుగా వుండి ఓ చెవి పారేసిన చుట్టుపక్కల వాళ్ళకూడా వినిపించింది.

సుధీర్ జవాబుకు కుసుమ తేలికగా నిట్టూర్చింది.

2

వాళ్ళిద్దరూ అలా సుమారు రెండు కిలోమీటర్ల దూరం కాలినడకన వెళ్ళారు. అంతవరకూ ఇద్దరూ ఏమీ మాట్లాడుకోలేదు.

కుసుమ బుర్రలో రకరకాల ఆలోచనలు తిరుగుతున్నాయి. విజయ్ ప్రవర్తన ఆమెను కలవరపరిస్తే సుధీర్ ప్రవర్తన ఆమెకు మతి పోగొడుతోంది.

"నా కాకలిగా వుంది. ఏదైనా హోటలుకు వెడదాం—" అన్నాడు సుధీర్.

"మీ యిష్టం..." అంది కుసుమ.

సుధీర్ ఆటోని పిలిచాడు. ఇద్దరూ ఆటోలో కూర్చున్నారు.

కుసుమ కాశ్చర్యంగా వుంది. అత దెవరో, తానెవరో? ఈరోజుకిలా కలిసి తిరుగుతున్నారు. విజయ్ తనను వాంఛించాడు. తను తప్పించుకుంది. ఇతడు విజయ్‌కి అన్ననంటున్నాడు. తనకీ అన్ననే అంటున్నాడు. తానతడితో తిరుగుతోంది.

ఇప్పుడు తనను భర్త చూస్తే?

కుసుమ శరీరం భయంతో జలదరించింది.

ఆటో ఓ ఖరీదైన హోటలు ముందాగింది. సుధీర్

ఆటో దిగి బాడుగ చెల్లించాడు. కుసుమ కూడా ఆటో దిగింది.

హోటల్లో అడుగుపెడుతూ కుసుమ భర్త గురించి ఆలోచించింది. తానూ, అతడూ కలిసి ఎప్పుడూ ఇంత ఖరీదైన హోటల్లో అడుగుపెట్టలేదు. పెళ్ళై మూడేళ్ళ యిందిప్పటికి.

హఠాత్తుగా తన అంతస్తు పెరిగినట్లనిపించిందామెకు. కానీ తన పక్కనున్నది భర్త కాదు.

“ఫామిలీ సెక్షన్లో కూర్చుంటే ఫ్రీగా వుంటుంది. ఎవరూ డిస్టర్బ్ చేయరు!” అన్నాడు సుధీర్.

“హోటల్లో డిస్టర్బ్న్సేమిటి?” అంది కుసుమ.

“నీకు నేను విజయ్ కథ చెప్పాలి....”

విజయ్ కథ అనగానే ఆమెలో కుతూహలం రేగింది.

“నీ యిష్టం....” అంది మళ్ళీ.

ఇద్దరూ ఫామిలీ సెక్షన్లో కూర్చున్నారు.

అది చిన్న సైజు గదిలా వుంది. గోడలకు అర్థ నగ్న తైలవర్ణ చిత్రాలు వ్రేలాడుతున్నాయి.

గది మధ్యలో నగిషీలు చెక్కిన అందమైన టేబిల్. టేబిల్ కటూ యిటూ అదే స్థాయిలో కుర్చీలు.

కుసుమ, సుధీర్ ఒకరికొకరు యెదురుగా కూర్చున్నారు.

“ఇక్కడ మనమెంత సేపు కూర్చున్నా అడిగేవాళ్ళు లేరు....” అన్నాడు సుధీర్.

కుర్చీలో కూర్చుంటే మంచంమీద పడుకున్నంత హాయిగా వుంది. వాళ్ళిద్దరూ కూర్చోగానే సన్నని స్వరంలో సంగీతం ప్రారంభమైంది.

“ఇంత పెద్ద గదిని ఇద్దరు మనుషులకు గంటలతరబడి

వదిలిపెడితే—హోటలు వాళ్ళకు వ్యాపారమేం వడు స్తుంది!" అంది కుసుమ అప్రయత్నంగా.

సుధీర్ నవ్వి—"ఇక్కడ టైమునుబట్టి ఛార్జి వుంటుంది. ప్రతి నిముషానికీ మనం పే చేయాలి. టిఫిన్ ఛార్జి అదనం. మనం పిలిస్తే తప్ప వెయిటర్ రాడు" అన్నాడు.

"నిమిషానికెంత ఛార్జి చేస్తారు?"

"రూపాయనుకుంటాను?" అన్నాడు సుధీర్.

"హమ్మయ్యో...." అనుకుంది కుసుమ. ఇలాంటిచోట టిఫిన్ చేయాలంటే హడావుడిగా నోట్లో కుక్కేసుకుని బయటపడాలి....

"ఇంత ఛార్జి ఇచ్చి యెవరు తింటారిక్కడ?"

"సాధారణంగా ప్రేమికులు.... వాళ్ళకీ హోటలోక వరం....డబ్బు చేసే టైములో తప్ప టైము తెలియదు వాళ్ళకు...." అన్నాడు సుధీర్.

"మనమిక్కడి కెందుకొచ్చాం?" అంది కుసుమ అనుమానంగా.

"నీ అన్న తన తమ్ముడి కథను నీకిక్కడే చెబుదామనుకుంటున్నాడు. సావధానంగా విని సానుభూతి చూపించాలి...." అన్నాడు సుధీర్.

కుసుమ మాట్లాడలేదు. అన్నని అతడనడం ఆమెకు ధైర్యాన్నిస్తోంది. పెంచుతోంది. కానీ మోసగాళ్ళ మాటలు నమ్మకూడదని మనసు హెచ్చరిస్తోంది.

సుధీర్ బల్లమీద మీట ఒకటి నొక్కాడు. కొద్ది క్షణాల్లో వెయిటర్ వచ్చాడు.

ఆ వెయిటర్ మహారాజులా వున్నాడు. కానీ వంగి వినయంగా వారిద్దరికీ నమస్కరించాడు.

"నీకేం కావాలి?" అన్నాడు సుధీర్.

"ఏముంటా యిక్కడ?" అంది కుసుమ.

"ఏం కావాలో చెప్పండి. తేవడం నా వంతు...." అన్నాడు వెయిటర్.

కుసుమ ఇడ్లీ చెప్పింది. సుధీర్ కూడా అదే చెప్పాడు.

వెయిటర్ వెళ్ళిపోయాడు.

"కథ ప్రారంభించనా?"

"ఊఁ"

సుధీర్ చెప్పసాగాడు.

• • •

ఒక లక్షాధికారి ఏకైక పుత్రుడు విజయ్. అతడికి నాలుగేళ్ళప్పుడు యెవరో దుండగులెత్తుకుపోతూంటే కాపాడాడు సుధీర్. అప్పుడతడికి పదేళ్ళు. విజయ్‌ని కాపాడగలగడం అతడి అదృష్టం. విజయ్‌ని దుండగులు బలవంతంగా ఆటో యెక్కిస్తూండగా చూశాడతడు. విజయ్ గింజుకుంటున్నాడు. సుధీర్ పదిమందినీ పోగు చేశాడు. అందరూ ఆ ఆటోని తరిమారు. దుండగులు భయపడి ఆటో దిగి పారిపోయారు. విజయ్‌ని ఒకరిద్దరు గుంపులోని వ్యక్తులు గుర్తుపట్టారు. సుధీర్ విజయ్ నింటికి చేర్చాడు.

ఆ రోజుతో సుధీర్ జాతకం మారిపోయింది.

సుధీర్‌కు తల్లి లేదు. తండ్రి వున్నాడు కానీ అతడికి సుధీర్ అంటే ఆసక్తిలేదు. రెండో పెళ్ళి ప్రయత్నంలో వున్నాడు. సుధీర్ స్కూలుకు వెడుతున్నాడు కానీ చదువు తిన్నగా రావడం లేదు. తల్లిదండ్రుల సంరక్షణలేని కుర్రాడిగా అతడు మిగతా పిల్లలతో పోల్చుకొని చిన్నతనం ఫీలయ్యేవాడు. వాళ్ళతో కలిసేవాడు కాదు.

విజయ్ ని కాపాడినందుకు సుధీర్ కా యింట ఆశ్రయం లభించింది. సుధీర్ తండ్రి పదివేల రూపాయలకు కొడుకు నాయునకు అమ్మేశాడు.

చిన్నప్పటిన్నించీ విజయ్ కి కొన్ని విలక్షణాలుండేవి. ఒకోసారి దేనికో అతడు విపరీతంగా నవ్వేవాడు. ఒకో సారి విపరీతంగా ఉద్రేకపడేవాడు.

డాక్టర్లు పరీక్షించి విజయ్ కి మతి భ్రమించలేదని నొక్కి చెప్పారు. అయితే అతడికి విపరీతమైన పట్టుదల వుంది. సాధ్యమైనంతవరకూ అతడి కోరికలు తీర్చడం మంచిదని డాక్టర్ల సలహా.

విజయ్ కి సుధీర్ విపరీతంగా నచ్చాడు. సుధీర్ నతడు అన్నా అని పిలిచేవాడు. సుధీర్ ని చూడగానే సంతోష పడేవాడు. ఆ యింట్లో విజయ్ తో సమంగా సుధీర్ ని చూడకపోతే అతడు మండిపడేవాడు. ఆ విధంగా సుధీర్ కి రాజభోగాల యోగం పట్టింది.

విజయ్ తండ్రి దీనికి సరిపెట్టుకున్నాడు. ఆయన సుధీర్ తో—"ఈ యింట్లో నీకు యే లోటూ రాదు. సుధీర్ కి నువ్వు అన్నవే! విజయ్ సంతోషంకోసం నేనేమైనా చేస్తాననడానికి నువ్వే నిదర్శనం. నువ్వు కూడా విజయ్ ను సంతోషంగా వుంచడానికి నీ కాయ శక్తులా ప్రయత్నించాలి—" అని చెప్పాడు.

సుధీర్ కా కుటుంబమంటే కృతజ్ఞత. విజయ్ అంటే ప్రాణం.

విజయ్ కి చదువు బాగా వచ్చింది. క్లాసులో ఫస్టుగా వచ్చేవాడు. అయితే అతడికి అప్పుడప్పుడు యేదో అయ్యేది. ఉన్నట్లుండి యెవరి పేరో చెప్పి వాళ్ళను కొట్టాలనే వాడు. తానన్నది జరిగేదాకా అతడు

శాంతించేవాడు కాదు.

అతడికి పద్దెనిమిదేళ్ళ వయసు వచ్చేక ఈ పిచ్చి ఇంకో రకంగా మారింది. వున్నట్లుండి-ఫలానా ఆడపిల్ల కావాల నేవాడు.

ఈ దేశంలో అదెలా సాధ్యమవుతుంది?

తండ్రికి విజయ్‌ని అదుపు చేయాల్సిన అవసరం కన పడింది. ఆయన మంచి మాటలతో అతడి మనసు మార్చాలని చూశాడు. కానీ ప్రయోజనంలేదు.

తన డబ్బుతో యెందరాడపిల్లలనైనా కొనగలడు విజయ్ తండ్రి. కానీ విజయ్‌కు తండ్రి తెచ్చే ఆడ పిల్లలవసరం లేదు. తను కోరిన వాళ్ళే కావాలి.

అతడు కోరిన వాళ్ళలో మధ్యతరగతి వాళ్ళున్నారు, గొప్పవాళ్ళున్నారు, పెళ్ళైన వాళ్ళుకూడా వున్నారు.

విజయ్ అడుగుతున్నాడు. వీలుపడ్డంలేదు.

ఒకరోజున విజయ్ ఇంట్లో చిందులు తొక్కాడు. అతణ్ని అదుపుచేయడం చాలా కష్టమయింది. డాక్టరు వచ్చి పరీక్షించి మత్తు ఇంజక్షన్ చేసి యెలాగో అతణ్ని నిద్రపుచ్చేడు.

"ఏమిటిది డాక్టర్?" అన్నాడు విజయ్ తండ్రి.

"అతడి కోరిక తీరాలి. తీర్చక తప్పదు...."

"ఎలా?" అన్నాడు విజయ్ తండ్రి. కొత్తగా పెళ్ళైన ఒక గుమస్తా భార్యను కోరుతున్నాడు విజయ్. ఆ కోరిక నెలా తీర్చగలడు తాను?

"ఒక్కసారి తన కోరిక తీరితే అతడు శాంతించ వచ్చు. లేకుంటే ఇప్పుడున్న తెలివి నశించి పిచ్చివాడు కావచ్చు...." అన్నాడు డాక్టర్.

"ఇంకేమీ ఉపాయం లేదా?" అన్నాడు విజయ్

తండ్రి దీనంగా.

"సైకియాట్రిస్టుని సంప్రదిస్తే పని జరుగవచ్చు—" అన్నాడు డాక్టర్.

అప్పటికే విజయ్ విషయంలో సైకియాట్రిస్టులను చాలామందిని సంప్రదించడం జరిగింది. అయితే యిది కొత్తరకం సమస్య కాబట్టి మళ్ళీ వెళ్ళడం మంచిదని తండ్రి అనుకున్నాడు.

ఆ ఊళ్ళో కొత్తగా ఫారిన్ రిటర్న్డు సైకియాట్రిస్టు వచ్చాడు. ఆయన గురించి పేపర్లలో మంచి ప్రచారం జరుగుతోంది. తండ్రి విజయ్ నాయన వద్దకు తీసుకుని వెళ్ళాడు. ఆయన విజయ్‌ని పరీక్షించి—"కుర్రాడు అన్ని విధాలా నార్మల్‌గా వున్నాడు. ఎందుకో అప్పుడప్పుడితడి మనసు భావోద్రేకానికి ప్రేరేపింపబడుతోంది. కనీసం ఒక్కసారి ఇతడి కోరిక తీర్చడానికి ప్రయత్నించండి. మెదడుకు శాంతి కలిగి ఉద్రేకం శాశ్వతంగా చల్లారవచ్చు—" అన్నాడు.

"చల్లారకపోతే?" అన్నాడు విజయ్ తండ్రి భయంగా.

"అప్పుడు నేను మందిస్తాను. ఒక సంవత్సరంపాటు ఆ మందు వాడాలి. ఆ మందు ప్రభావం అయిదు సంవత్సరాలుంటుంది. అనగా అయిదు సంవత్సరాలపాటు మీ విజయ్ పూర్తిగా నార్మల్‌గా వుంటాడు. ఆ తర్వాత అదే అతడికి అలవాటు కావచ్చు...."

"అలాంటప్పుడా మందిప్పుడే ఇవ్వచ్చు గదా!" అన్నాడు విజయ్ తండ్రి ఆశగా.

"అది ప్రమాదకరమైనది. అత్యవసర పరిస్థితుల్లో తప్ప వాడకూడదు. ఏ దారీ లేనప్పుడే మేమా మందు రికమండ్

చేస్తాం. మరో విషయం—ఆ మందును ఒక మనిషి తన జీవితకాలంలో ఒక సంవత్సరం మాత్రమే వాడాలి. అంతకుమించి వాడితే ప్రాణప్రమాదం—"

"అంటే మందు వాడిన అయిదు సంవత్సరాలకు విజయ్ యథాప్రకారం ప్రవర్తించినా అతడికింకే మందులూ లేవన్నమాట!" అన్నాడు విజయ్ తండ్రి.

"లేవు—" అన్నాడు డాక్టర్.

ఇంటికి వెళ్ళాక విజయ్ తండ్రి సుధీర్‌తో విషయం చర్చించాడు. సుధీర్ విజయ్‌కు మందివ్వద్దన్నాడు.

అప్పుడిద్దరూ కలిసి బాగా ఆలోచించి—కొందరు కాల్‌గర్ల్సని విజయ్ నాకర్షించే విధంగా నియమించాలనుకున్నారు.

కానీ విజయ్ గుమస్తాభార్యకోసం పట్టుబట్టాడు.

అప్పుడు సుధీర్ ఒకసారి ఆ గుమస్తా ఇంటికి వెళ్ళాడు.

అతడి పేరు బాబూరావు. సుధీర్ వెళ్ళినపుడతడింట్లో లేడు. భార్య మోహన వుంది.

సోషల్ వర్కుకు సంబంధించిన సర్వే గురించి తాను వచ్చినట్లు చెప్పుకొని సుధీర్ వివిధ విషయాల్లో ఆమె అభిప్రాయాలు సేకరించాడు.

మోహన బియ్యే ప్యాసయింది. అన్నింట్లోనూ విశాల భావాలున్నాయి. కానీ ఆమె, భర్త కూడా నీతికి, నిజాయితీకి, శీలానికి విలువనిస్తారు. ప్రాణం పెడతారు.

సుధీర్ విజయ్ సమస్య గురించి యథాలాపంగా చెప్పినట్లు చెప్పాడు.

మోహన చాలా మామూలుగా — "స్త్రీకి శీలం ముఖ్యం. అది పోతే ఆమె బ్రతుకదు. విజయ్‌ని బాగు చేయాలంటే ఓ స్త్రీ బలికావాలి. ఎలాగూ బలి తప్ప

నప్పుడు—విజయ్ తనే బలికావడం మంచిది—" అనే సింది.

కాసేపు మాట్లాడేక ఆమె డబ్బుకూడా లోంగని మనిషని అతడికర్థమయింది. అతడామెవద్ద సెలవు తీసుకున్నాడు.

ఇక తప్పనిసరి....

భర్తకు యాక్సిడెంటయిందని మోసంచేసి మోహనను విజయ్ గదికి చేర్చారు. అక్కడ ఆమె విజయ్ చేత చెరచబడింది.

మోహన అవమానంతో యింటికి వెళ్ళింది. గ్యాస్ స్టవ్ యాక్సిడెంటు స్పష్టించుకుని చనిపోయింది.

మోహనతో అనుభవం విజయ్‌కు తృప్తినివ్వలేదు. అతడికి కొన్ని కోరికలున్నాయి. వ్యభిచారిణులు కూడా సిగ్గుపడే కోరికలవి. మోహన అతడు కోరిన విధంగా ప్రవర్తించలేదు సరిగదా-అతణ్ణి ప్రతిఘటించింది, తిట్టింది.

నాలుగురోజుల తర్వాత విజయ్ ఓ బడిపంతులు కూతుర్ని కోరాడు. విజయ్ తండ్రి భయపడ్డాడు.

"ఆ అమ్మాయిని పెళ్ళిచేసుకో" అని సుధీర్ అతడికి సలహాయిచ్చాడు.

"నేను పెళ్ళిచేసుకోను. ఒకసారనుభవించిన ఆడదాని ముఖం మళ్ళీ చూడను నేను...." అన్నాడు విజయ్.

ఈసారి సుధీర్ కూడా ఆలోచనలో పడ్డాడు. బడిపంతులు కూతుర్ని డబ్బాశతో లొంగదీసుకుని విజయ్ కోరిన విధంగా ప్రవర్తించమని కోరాలని అతడనుకున్నాడు.

ఈలోగా ఘోరం జరిగిపోయింది.

భార్య చావుకు కారణం తెలిసిన బాబూరావు పగ

బట్టి అవకాశంకోసం వేచివుండి—ఒకరోజున విజయ్ తలిదండ్రులిద్దర్నీ క్రూరంగా హత్య చేశాడు. ఆపైన పోలీస్ స్టేషన్ కు వెళ్ళి తనే వాళ్ళను పగతో హత్య చేశానని చెప్పి వాళ్ళముందే పొడుచుకుని చనిపోయాడు.

విజయ్ లో మార్పు తీసుకుని రావడానికిదే మంచి సమయమని సుధీర్ అనుకున్నాడు. అతడు విజయ్ కి తలిదండ్రులెందుకు హత్య చేయబడ్డారో చెప్పాడు.

బదులుగా విజయ్ — "నన్నెవ్వరు చంపుతారో చూస్తాను. నాకు నచ్చిన ఆడదాన్ని నా కిష్టం వచ్చినట్లు అనుభవించడం నా జన్మహక్కు...." అన్నాడు. అతడిలో ఆవేశం మరింత ఎక్కువయింది.

ఇక లాభంలేదని సుధీర్ అతడికి మందిప్పించాడు.

మందు పని చేసింది.

విజయ్ లో చెప్పుకోదగ్గ మార్పు వచ్చింది. అతడు ఎంకాం ప్యాసయ్యాడు. ఆస్తివ్యవహారాలు చూడ్డానికి మాత్రం ఇంకా పూర్తిగా సుధీర్ మీదనే ఆధారపడుతున్నాడు.

సుధీర్ అతడికి బాధ్యతలప్పగించాలని ప్రయత్నించాడు.

విజయ్ అంగీకరించలేదు. అతడందుకు రెండు కారణాలు చెప్పాడు. ఒకటి—"తండ్రిపోగానే అన్ని బాధ్యతలూ తగులుకోకుండా కాపాడ్డానికి నీవంటి అన్న ఉండడం నా అదృష్టం—" అన్నాడు.

రెండు—"ఇది నా ఆస్తి కాదు. మన ఆస్తి. అన్నదమ్ములు విడిపోయేటప్పుడే ఆస్తిని పంచుకుంటారు. మనం ఎప్పటికీ విడిపోకూడదని నా ఆశయం. అన్నదమ్ములు కలిసి ఉన్నప్పుడు బాధ్యతలు అన్నవి...." అన్నాడు.

"మరి తమ్ముడికి బాధ్యతా ఉండదా?" అనడిగాడు సుధీర్.

"ఆస్తి బాధ్యత తీసుకోమంటేతప్ప—మిగతా అన్ని విషయాల్లోనూ అన్నమాట వినడం తమ్ముడి బాధ్యత—" అన్నాడు విజయ్.

తండ్రిపోయిన అయిదేళ్ళలోనూ విజయ్, సుధీర్ ల అనుబంధం మరింత బలపడింది.

ఇంక విజయ్ మామూలు మనిషయ్యాడనే సుధీర్ భావించాడు. కానీ అయిదుసంవత్సరాలు గడచేక పూర్వపు జాడ్యం అతడిలో ప్రవేశించింది. అయితే ఇప్పటి పద్ధతి వేరుగా ఉంది. మనిషిలో వివేకం పెరిగింది. నిదానంగా ఉంటున్నాడు. కోరిక మాత్రం చావలేదు.

"ఆ కోరిక ప్రమాదం...." అని సుధీర్ హెచ్చరించాడు.

"ఆ ప్రమాదమేదో నేను చూసుకుంటాను. నా కోరిక గురించి నిన్ను బాధించను...." అని మాత్రం విజయ్ సుధీర్ కి మాటిచ్చాడు.

మాటిచ్చిన వారంరోజులకు విజయ్ ని ఓ పిల్ల అన్న చావబాది వదిలిపెట్టాడు. అతడివళ్ళు హూనమయింది. అదృష్టవశాత్తూ ఎముకలు విరగలేదు.

మరో పదిరోజుల్లో ఇంకొకామె అతడికి విషం పెట్టింది. విజయ్ స్పృహతప్పిపోతే భయపడి ఓ రిక్షావాడికి డబ్బిచ్చి—హాస్పిటల్ కు పంపించింది. అక్కడో డాక్టర్ విజయ్ ని గుర్తుపట్టి—స్పెషల్ వార్డులో చేర్చాడు. సమయానికి సరైన ట్రీట్ మెంటు జరుగడంవల్ల విజయ్ బ్రతికి బయటపడ్డాడు.

సుధీర్ విజయ్ ని హెచ్చరించాడు.

"భయపడకు. నా కిది సరదాగావుంది. ఏదో రోజున నా గమ్యం నేను చేరుకుంటాను. ఇప్పుడు జరిగిన అనుభవాలన్నీ నా తప్పుల కారణంగా అయ్యాయి. ఒకసారి చేసిన తప్పు మళ్ళీ చేయను...." అన్నాడు విజయ్.

సుధీర్ తన ప్రయత్నాల్లో తానుంటున్నాడు. విజయ్‌ని కాపాడ్డంకోసం—అతడు శత విధాల ప్రయత్నిస్తున్నాడు. అయితే అంతవరకూ ఒక్కసారికూడా విజయ్ కోరిక తీరలేదని అతడికెంతో బాధగావుంది. అది జరిగితే విజయ్‌లో మార్పు వస్తుందేమో!

విజయ్ కొన్నిచోట్ల దెబ్బలు తింటున్నాడు. కొన్ని చోట్ల అవకాశం చివరి క్షణాల్లో చేజారిపోతోంది. కానీ అతడి విషయమంతగా బయటకు పొక్కడంలేదు. ఎందుకంటే ఆడదాని పరువు కిలాంటివి బయటకు చెప్పుకుందుకు అడ్డువస్తాయి.

అయినా ఎందుకైనామంచిదని సుధీర్ అప్పుడప్పుడు విజయ్‌ని తీసుకుని స్థలం మార్చుతున్నాడు.

సుధీర్ మరోరకంగా కూడా తన ప్రయత్నాలు చేశాడు. కొందరమ్మాయిలకు డబ్బిచ్చి క్రమంగా విజయ్ మీదకు పురిగొల్పాడు. తనకు తానై వచ్చిన ఏ ఆడపిల్లనూ విజయ్ పెద్దగా ఆదరించలేదు. అతడిలోని ఉద్రేకం ఎటువంటిదో తెలియదు.

సుధీర్ విజయ్‌ని బాగా గమనించి ఒక విషయం తెలుసుకున్నాడు. వేటాడే ముందు పులి లేడిపిల్ల నెన్నుకున్నట్లు—అతడు బయట తిరిగేటప్పుడు తనకుతానై ఓ అమ్మాయి నెన్నుకుంటాడు. క్రమంగా ఆమె వివరాలు, చిరునామా తెలుసుకుంటాడు. ఆమెను ఒంటరిగా పట్టడానికున్న సులువులు ఆలోచిస్తాడు. ఒకరోజు తన పథ

కాన్ని అమలు చేస్తాడు.

ఇవన్నీ వివరంగా డైరీలో రాసుకుంటాడు.

డైరీ గురించి తెలిసేక సుధీర్ పని సులభమయింది. అతడు విజయ్ డైరీని రహస్యంగా చదివి ముందుగానే తన జాగ్రత్తలో తానుండేవాడు. విజయ్ ఏ పరిస్థితిలో ఉంటాడోనని ఆ సమయంలో ఒక డాక్టర్ని తన కూడా ఉంచుకుంటున్నాడు.

కుసుమ వివరాలు డైరీలో చదివాడు సుధీర్.

"ఆమె పిరికిది. ప్రాణభయంతో ఏమైనా చేస్తుంది. నా కోరిక ఈమె కారణంగా తప్పక తీరుతది. నా కళ్ళెదుట ఈమె నగ్నంగా స్నానం చేయాలి. ఆ తర్వాత నేనామె ననుభవించాలి. తలచుకుంటే నే నా వళ్ళు పరవశిస్తోంది. అనుభవంలో ఇంకెంత బాగుంటుందో...." అని రాసుకున్నాడతడామె గురించి.

సుధీర్ డాక్టర్ని తీసుకొని వచ్చేసరికి విజయ్ తలమీద దెబ్బ!

● ✱ ●

ఈ కథ చెబుతూండగా మధ్యలో వాళ్ళు టిఫిను తినడమూ అయింది. కుసుమకు కథ వింటూంటే వళ్ళు జలదరించింది.

అచ్చోసిన ఆంబోతు విజయ్!

స్నానాల గదిలో షవరు క్రింద తను....తననే చూస్తూ అతడు....

ఆ అనుభవం తన కెంత జుగుప్సాకరంగా ఉంది!

అది విజయ్ మనసులోని కోరిక. అదీ తను, భర్త— బయట కలిసి తిరుగుతూండగా చూసినప్పు డతడికి కల్గిన కోరిక. అందుకే అతడు

గింది.

పురుషులందరూ ఇలాగే ఆలోచిస్తారా? ఇదేనా వారి సంస్కారం!

విజయ్ ఆలోచన ఏ రీతిగా ఉన్నాయో—మిగతా పురుషులందరికీ తెలిస్తే యేం చేస్తారు?

"విజయ్ మీద నీకు జాలి కలుగ లేదు. అవునా?"

ప్రాణభయంతో సిగ్గువిడిచి నగ్నంగా డ్రెస్సింగు టేబిలు ముందు నిలబడిన తనను రెండు చేతులతో బలంగా నడుం దగ్గర పట్టుకున్న విజయ్ ఆమెకు గుర్తుకు వచ్చాడు.

"అవును—" అందామె.

"ఎందుకని?"

"అది సహజం...."

"ప్రతి పురుషుడికీ స్త్రీ అంటే బలహీనత....అదీ సహజమే!"

"సహజానికీ కొన్ని నియమాలుంటాయి...."

"నియమాలను త్రికరణశుద్ధిగా పాటించేవారెక్కడా ఉండరు. స్వార్థమో, భయమో—మనిషి నియమాలు పాటించేలా చేస్తుంది...."

"అది స్వార్థపరుల భావం...."

సుధీర్ నవ్వి—"కాదని ఇప్పుడే ఋజువు చేస్తాను. అందువల్ల నా కేమయినా ఫలితముంటుందా?" అన్నాడు.

"అంటే?"

"వివరాలు తర్వాత చెబుతాను. సరిగ్గా ఎనిమిది గంటలకు మనం హోటల్ హానీమూన్‌కు వెడదాం...." అన్నాడు సుధీర్.

"వెళ్ళి...."

"మళ్ళీ నీవు మాటిస్తున్నాను. నేను నిన్ను తాకను...."

"కానీ విజయ్ ..."

"అర్థమయింది నీ అనుమానం. నేను నిన్ను విజయ్ కోసం తీసుకుని వెళ్ళడం లేదు. అవతల విజయ్ చావు బ్రతుకుల్లో వున్నాడు. అది నిజం. అందులో నాటకమేమీ లేదు. నేనే కాదు. నిన్నెవ్వరూ తాకరు...." అన్నాడు సుధీర్.

అతడి కనులలో నిజాయితీ స్పష్టంగా కనబడుతోంది—"అయితే అక్కడేం చేస్తాం?"

"జీవితాన్ని గురించి నువ్వో కఠోరసత్యాం తెలుసుకోవాలి...."

3

రాత్రి ఎనిమిది గంటలు.

సుధీర్, కుసుమ—ఇద్దరూ ఓ గదిలో వున్నారు. విశాలమైన ఆ గదిలో ఖరీదైన కార్పెట్ పరచబడివుంది. తళతళ మెరిసే ఫర్నిచర్ గాలిలో తేలిపోతున్న భ్రమ కలిగించే సోఫాల్లో ఇద్దరూ కూర్చుని వున్నారు. వారి ఎదురుగా ఓ టెలివిజన్ సెట్టుంది. సుధీర్ చేతిలో కాల్క్యులేటర్ వంటి సాధన మొకటుంది.

"ఈ గదికి అద్దె రోజుకు వెయ్యి రూపాయలు...."

"ఏమిటి దీని ప్రత్యేకత?...." అంది కుసుమ కుతూహలంగా.

"ఈ హోటల్లో యిలాంటి గదులు నాలుగున్నాయి. బుకింగ్ అంత సులభం కాదు...." అన్నాడు సుధీర్.

"ఎందుకని?"

"ఈ హోటల్లో మొత్తం రెండువందల గదులున్నాయి. అందులో నాలుగు గదులు ఇలాంటివి. పన్నెండు గదులు యువతీ యువకుల రహస్యానుభవాలకి ప్రత్యేకం. ఆ గదుల్లో యేం జరుగుతున్నదీ చూసే సదుపాయం యిక్కడ ఉన్నది. నీ యెదురుగా ఉన్న టీవీ అందుకే!"

కుసుమ ముఖం ఎర్రబడింది—"నాకిది చెప్పడంలో నీ ఉద్దేశ్యం?" అందామె తీవ్రంగా.

"మేడమ్—మాటి మాటికీ నామీద కోపం తెచ్చుకో వద్దు. నువ్వూ నేనూ కలిసి చూస్తూన్న అనుభూతి ఇక్కడుండదు. చెప్పాలంటే టీవీ యిప్పుడాన్లో నే వుంది. కానీ యేమీ కనపడదు. అది పోలీసుల తృప్తికోసం. ఇదిగో ఈ కళ్ళజోడు తీసుకో. ఇయర్ ఫోన్ పెట్టుకో—ఈ రిమోట్ కంట్రోలు అందుకో. ఇందులో ఈ పక్కనున్న పన్నెండు నంబర్లూ—నేను చెప్పిన ఆ పన్నెండు గదులకూ సంబంధించినవి. ఏ నంబరు నొక్కితే ఆ గదిలోని దృశ్యం చూస్తావు. చూడక తప్పదు. ఓ కఠోరజీవిత సత్యం నువ్వు తెలుసుకోవాలి...." అన్నాడు సుధీర్.

"ఏమిటది?"

"ఈ హోటల్లో యిలాంటి సదుపాయాలన్నీ యెవరి కోసం? ఇది సంస్కారానికి సంబంధించిన విషయమేనా? మంచికీ, చెడ్డకూ నిర్వచనం యెవరిచ్చారు? ఇక్కడిలా జరుగుతున్నట్లు సామాన్యులకు తెలియకపోవచ్చు. అవినీతి గురించి లెక్చర్లు దంచే నాయకులకు, ఏలుతున్న ప్రభువులకు, నిరోధించవలసిన అధికారులకు — అందరికీ తెలుసు.

కానీ ఈ హోటలు ఈ విధంగా యిప్పటికి నాలు

గేళ్ళు పూర్తిచేసింది. ఇంకా యెన్నోయేళ్ళు పూర్తిచేయ నుంది. నదికి రోజుకు వెయ్యి రూపాయలంటే లెక్క చేయకుండా యెందరో యెగబడి ఈ గదులు బుక్ చేసు కుంటున్నారు. అంటే డబ్బు అన్ని తప్పుల్ని సవరించగల దనే కదా అర్థం! అలాంటప్పుడు—అంతకంటే ఎక్కువ డబ్బివ్వగల విజయ్ కు—ఒక్కసారంటే ఒక్కసారి—యే స్త్రీ సహకరించదేం?" అన్నాడు సుధీర్.

"ఏమిటి నువ్వు చెప్పదల్చుకున్నది?...." అంది కుసుమ.

"ముందు విశేషాలు చూడు. తర్వాత మాట్లాడు కుందాం—...."

కుసుమ కళ్ళజోడు పెట్టుకుంది. చెవుల్లో ఇయర్ ఫోన్ పెట్టుకుంది. ఎదురుగా వున్న టీవీ స్క్రీన్ లో ఆమెకు కార్యక్రమాలు కనబడుతున్నాయి.

మైకేల్ జాక్సన్ పాట వస్తోందందులో. ఆమె అతడి గురించి వినివుంది.

కుసుమ కళ్ళజోడు తీసేసింది. టీవీలో యేమీ లేదు.

"తమాషాగా ఉందే—" అనుకుంటూ ఆమె రిమోట్ కంట్రోల్లో ఒక గది నంబరు నొక్కింది. ఇద్దరు ప్రేమి కులు. ఒకరి కౌగిలిలో ఒకరు. ఇద్దరూ గాఢంగా ముద్దు పెట్టుకుంటున్నారు.

కుసుమ మరో మీట నొక్కింది. ఆ దృశ్యం ఆమెకు షాక్ ను కలిగించింది. మరో మీట నొక్కేముందామెకు చేతులు వణికాయి.

మూడు .... నాలుగు .... అయిదు .... ఆరు ....

ఒక్కొక్కటిగా మీటలు నొక్కి చూస్తోంది కుసుమ.

అంతవరకూ తెరమీద చూడని దృశ్యాలవి. చూస్తా నని యెప్పుడూ అనుకోనిదృశ్యాలు. చూస్తూంటే జుగుప్సా కరంగానూ ఉంది. కుతూహలంగానూ ఉంది. మనసు కిబ్బందిగానూ ఉంది. ఆస క్తికరంగానూ ఉంది. శరీరంలో కోరిక పుడుతోంది. అసహ్యమూ రేగుతోంది.

కుసుమ ఏడవమీట నొక్కింది.

అప్పుడామె బ్రమ్మాన్పడిపోయింది.

అది స్నానాల గది. గదిలో షవర్లోంచీ నీళ్ళు పడు తున్నాయి. ఆ నీళ్ళ కింద ఓ యువతి. ఆమె స్నానం చేస్తోంది. స్నానం చేస్తున్న ఆమె కళ్ళలో భయం. ఆమెను చూడగానే కుసుమకు తనే గుర్తొచ్చింది.

ఆ యువతి కళ్ళలో భయానికి కారణముంది. ఆమెకు కాస్త దూరంలో నిలబడి ఓ యువకుడామెనే చూస్తు న్నాడు. అతడి కళ్ళలో సంతోషం. మెరుపు.

ఆ యువతి భయానికి కారణం అదేమీ కాదు. ఆ యువకుడి చేతిలో తళతళ మెరిసే కత్తి వుంది. ఆమె ఆ కత్తినే చూస్తూ స్నానం చేస్తోంది.

ఆ యువకుణ్ణి చూడగానే ఆమెకు విజయ్ గుర్తుకు వచ్చాడు.

కుసుమ ఆ దృశ్యం చూసి బ్రమ్మాన్పడిపోవడానికి కారణముంది.

ఆ యువకుడామెకు తెలుసు.... అతడామె భర్త!

ఇది కలా, నిజమా?

కుసుమ కళ్ళజోడుతీసి సుధీర్ వైపు తిరిగింది.

"ఇంకా నువ్వు అయిదు మీటలు నొక్కాలి!" అన్నాడు సుధీర్.

"వద్దు...." అంది కుసుమ—"నాకింకేమీ చూడా

లని లేదు....”

“నీ కిప్పుడో కఠోర సత్యం చెప్పనా?” అన్నాడు సుధీర్.

కుసుమ మాట్లాడలేదు.

“ఈ హోటల్లో నాకున్న పలుకుబడికి కారణం విజయ్ డబ్బుకాదు. అతడి....”

మాట్లాడలేదు కుసుమ.

“తనకు నచ్చిన యువతిని చూడగానే విజయ్ తన మనసులో రేగే భావాలను డైరీలో రాసుకుంటాడు. అతడి భావాలను నే నీ హోటలువాళ్ళ కమ్ముకుంటాను. అతని భావాలకెంత పాప్యులారిటీ అంటే — ఇప్పుడున్న పన్నెండు గదుల్లోనూ అతడి భావాలే అమలు జరుగుతున్నాయి..” అన్నాడు సుధీర్.

“అంటే?” అంది కుసుమ అప్రయత్నంగా.

“స్త్రీల్లో విలక్షణత కోరడం మానవ సహజం. అటువంటి విలక్షణతను పదిమందినుంచీ సేకరించి ఉంచుతా రీ హోటలువాళ్ళు. అవన్నీ ఓ పుస్తకంలో రాసి వున్నాయి. అనుభవాన్ని కోరివచ్చిన పురుషులు తమకు కావలసిన విలక్షణతను పుస్తకం చూసి ఎన్నుకోవచ్చు. ఆ ఎన్నికలో ఎక్కువమంది పురుషులు విజయ్ భావాలను కాంక్షిస్తున్నట్లు తెలిసింది. అంటే అతను అదుపు చేసుకోలేకపోతున్న కోరికల నెందరో అదుపు చేసుకోగలుగుతున్నారు తప్పితే— కోరికల విషయంలో ఇద్దరికీ తేడా లేదని అర్థం....”

కుసుమ నిట్టూర్చి కళ్ళజోడు మళ్ళీ పెట్టుకుని టీవీ వంక చూసి షాక్ తిన్నట్లు కళ్ళజోడు తీసేసింది.

“ఏమయింది?” అన్నాడతడు.

"జరుగుతున్నది చూడ్డానికీ గదికి రోజుకు వెయ్యి రూపాయల అద్దె. ఆ గదుల్లో అనుభవం పొందుతున్న వారెంత ఫే చేస్తారు?" అంది కుసుమ.

"యువతులీ హోటలుకు సంబంధించినవారు. దీనికి దేశమంతా బ్రాంచిలున్నాయి. ప్రతి రెండు నెలలకీ యువతులకు స్థలం మార్పుంటుంది. వారికి మంచి జీతాలుంటాయి. యువకులను హోటలువారే ప్రత్యేకంగా ఎన్నిక చేసి విషయం చెప్పి వారి అనుమతి తీసుకుంటారు. సాధారణంగా ఇందు కంగీకరించని యువకులుండరు...."

"యువకుల ఎన్నిక ఎలా జరుగుతుంది?"

"హోటలుకు సంబంధించిన ఒక వ్యక్తికి ఆ పనిమీదే వుంటాడు. తనకు నచ్చిన వారిని అతడు స్వయంగా కలుసుకొని మాట్లాడి టైము ఫిక్స్ చేస్తాడు...."

అంతా జుగుప్సాకరంగా అనిపించినా జరిగిందేమిటో అర్థమయింది కుసుమకు. తన భర్తనుకూడా ఈ హోటలు మనిషి కలుసుకొని వుంటాడు. అతడు వెంటనే ఆనందంగా అంగీకరించి వుంటాడు.

కుసుమ మళ్ళీ కళ్ళజోడు పెట్టుకొంది.

తనకూ ఇలాంటి అనుభవం జరిగింది. అప్పుడు తానతణ్ని ఇనుపగూటంతో మోదింది. ఇక్కడ తన భర్త ఆమెను తనకు దగ్గరగా హత్తుకొంటున్నాడు.

విజయ్‌ను తానసహ్యించుకొంది. అదే కోరిక తన భర్త మనసులోనూ వుంది. ఇప్పుడది తీర్చుకుంటున్నాడు.

కళ్ళముందు దృశ్యం భరించలేకపోతోంది కుసుమ.

"నేను రూంలో వారితో మాట్లాడవచ్చా?" అనడిగిందామె.

"నీ పేరు చెప్పి అతడి అందాన్ని మెచ్చుకోవచ్చు"

అన్నాడు సుధీర్ — "ఒకవేళ నీకు తెలిసినవారెవరైనా వుంటే మాత్రం వాళ్ళను కలవరపెట్టకు. ఎందుకంటే వాళ్ళమీద ఫిల్మ్ తయారవుతూంటుంది. ఎరిగున్న వాళ్ళు ఫోన్ చేస్తే వాళ్ళు కలవరపడతారు...." అని — "వాళ్ళతో మాట్లాడ్డానికి ఫోన్ సదుపాయముంది...." అన్నాడతడు.

"కైండ్లీ గివ్ మి ది కనెక్షన్!" అంది కుసుమ.

సుధీర్ ఆమెను గదిలో వున్న ఫోన్ వద్దకు తీసుకొని వెళ్ళాడు. ఓ నంబర్ డయల్ చేసి రిసీవరామెకిస్తూ— "నువ్వు తప్పుగా మాట్లాడితే డిస్కనెక్ట్ చేయడానికి సిద్ధంగా వున్నాన్నేను...." అని హెచ్చరించాడు.

"హలో — నా పేరు రాధ. నీ పేరు చెబుతావా?" అంది రాధ. అతడు తన పేరు చెప్పి .... "రాధంటే ఎవరు?" అన్నాడు.

"మనం రేపు కలుసుకుందాం. నీ యింటి అడ్రసు చెప్పు...."

"ఇల్లు వద్దు. ఆఫీసు అడ్రసిస్తాను. పది దాటేక రా...." అంటూ అతడు తన ఆఫీసు చిరునామా చెప్పాడు.

కుసుమ ఫోన్ పెట్టేసి కళ్ళు తుడుచుకుంది.

"ఏమయింది?"

"అతడు నా భర్త!" అందామె ఏడుపు గొంతుతో.

సుధీర్ ఆశ్చర్యంగా — "ఈజిట్!" అని — "నీ వంటి ఉత్తమ యిల్లాలి భర్త నీ విధంగా నే నూహించలేదు—...." అన్నాడు.

"నీకు తెలుసు. నా భర్త నిందులోకి నువ్వే దించావు. కావాలనే నన్నిక్కడకు తీసుకొచ్చి ఈ దృశ్యం చూపిం

చావు....” అంది కుసుమ.

సుధీర్ తడబడలేదు—“పోనీ అలాగే అనుకో—ఎందుకిలా చేశానంటావు?” అన్నాడు.

“నాకు తెలియదు....”

“నేను చెబుతాను విను....” అని గొంతు సవరించుకున్నాడు సుధీర్ — “అవకాశం వస్తే తప్పులు చేసేవాళ్ళెందరో అయితే అవకాశం కల్పించుకొని తప్పులు చేసేవారు కొందరే వుంటారు. విజయ్ ఆ కొందరిలో ఒకడు. ఒకే ఒక్కసారి అతడి కోరిక తీరితే అతడిలో అవకాశం వచ్చినా తప్పుచేయని గొప్ప మన స్తత్వం ఏర్పడుతుందని నా అభిప్రాయం. అది సరైనదో కాదో తేల్చుకుందుకు నీ సహకారం కావాలి. ఒక్కసారికి.... ఆలోచించు.

ఇందులో నువ్వు తప్పుచేయడంలేదు. సాటిమనిషిని బ్రతికించడంకోసం మనిషి తన రక్తాన్నిస్తున్నాడు. కనుగుడ్లనిస్తున్నాడు. మూత్రపిండాలనిస్తున్నాడు. నువ్వు శీలాన్ని పోగొట్టుకుంటున్నానన్న ఆలోచన మనసులోకి రానివ్వకు. విజయ్ రోగి. నువ్వు మందు. రోగి బాగుపడినా మందు తరిగిపోదు. మానసికంగా నువ్విందుకు సిద్ధపడాలి. ఏ వ్యక్తికోసం నువ్వు విజయ్ వశంకాలేననుకొంటున్నావో ఆ వ్యక్తి తన సుఖంకోసం యేమైనా చేస్తాడని యిప్పుడే చూశావు. ఇప్పుడాలోచించి చెప్పు....”

“ఆలోచించను. ఆరోగ్యం బాగుపడగానే విజయ్‌ని మా యింటికి పంపు....” అంది కుసుమ. ఆమె గొంతులో ఆవేశముంది.

4

సమయం — మిట్టమధ్యాహ్నం రెండు గంటలు....

సాధారణంగా ఆ సమయంలో కుసుమ నిద్రపోపోతూంటుంది. కానీ ఆ రోజు నిద్రపోవడం లేదు.

ఆమె విజయ్ కోసం ఎదురుచూస్తోంది.

అంతకు ముందు కొద్దిరోజుల క్రితం ఆకస్మికంగా అనుకోకుండా జరిగిన విశేషం ఈరోజు మరోసారి నాటకంలా జరుగుతుంది.

మానసికంగా, శారీరకంగా కుసుమకు తృప్తి కలిగించని నిర్ణయమది. కానీ ఆమెలో కసి, పగ. ఆమె యిప్పుడు భర్తతో తిన్నగా మాట్లాడడంలేదు. అతడికి విషయమూ చెప్పలేదు. అతడిలో తప్పుచేసిన వాడి అనుభూతిని గుర్తించి మరింత ఆవేశపడుతోంది.

తప్పుకు సమాధానం తప్పు కాదు. పతనానికి పతనం బదులు కాదు. అయినా కుసుమ లోతుగా ఆలోచించదల్చుకోలేదు. విజయ్ కోరిక తీరితే తప్ప ఆమె ఆవేశం చల్లారదు. అయితే అతడి కోరికను తీర్చి తను సాధించేదేమిటో ఆమెకు తెలియదు.

అతడు బాగుపడతాడు....

బాగుపడకపోతే?

కుసుమ ఆలోచిస్తోంది. వీధి తలుపులెవరో తట్టారు.

ఒక్కసారి కుసుమ శరీరం ఆపాదమస్తకమూ వణికింది.

ఏం జరుగుతుందిప్పుడు?

తానతడికి సహకరించగలదా?

మనసు ఎదురు తిరుగుతోంది.

వీధి తలుపులు ఎవరో తట్టారు.

కుసుమ మనసు సెదిరించి వెళ్ళి తలుపులు తీసింది.

గుమ్మం బయట విజయ్ వున్నాడు. అతడు తటాలున లోపలకు వచ్చి తలుపులు వేశాడు.

కుసుమ అతడి చేతివంక చూసింది. చేతిలో కత్తి వుంది.

"ఎవరు నువ్వు?" అందామె.

"నా పేరు విజయ్...." అన్నాడతడు.

"ఎందుకొచ్చావ్?"

"నీకోసం...."

"చేతిలోని ఆ కత్తిని పారేయి. నాకది చూస్తే భయం...." అంది కుసుమ.

"మరి నేను చెప్పినట్లు వింటావా?"

"వింటాను...."

"నిజంగా...."

"ఊఁ."

అతడు కత్తిని క్రింద పారేశాడు. ఇద్దరూ బాత్రూంకు వెళ్లారు. అతడు కోరిన విధంగా ఆమె షవర్ క్రింద నిలబడి స్నానం చేసింది.

"నీకిప్పుడు నేనంటే భయంలేదా?" అన్నాడతడు ఆశ్చర్యంగా.

"భయమెందుకు?" అంది కుసుమ.

"అంటే సుధీర్ చెప్పింది నిజమేనన్నమాట!"

"ఏమిటా నిజం?"

"నువ్వు నాకు పూర్తిగా సహకరిస్తావని...."

కుసుమ నవ్వి—"అవును...." అంది.

విజయ్ వెంటనే వెనక్కు తిరిగి — "నాతో రా!" అన్నాడు.

ఇద్దరూ పడక గదిలోకి వెళ్ళారు. విజయ్ తలుపులు వేశాడు.

"నీకు బాధగా లేదూ?" అన్నాడు అతడు.

"నీకు బాధగా వుందా?" అంది కుసుమ.

"నీకు బాధగా వుంటే నాకూ బాధగా వుంటుంది."

కుసుమ సాలోచనగా — "ఒక్కసారి నీ కోరిక తీర్చడానికి నాకు బాధ వుండదు...." అంది.

"నిజంగా నా కోరిక తీరుస్తావా?"

"ఊఁ."

"అయితే చెప్పనా?"

"ఊఁ."

"ఇప్పుడు నువ్వు నాకు దగ్గరగా రావాలి...."

కుసుమ అతడిని సమీపించబోగా—"అప్పుడే కాదు" అన్నాడతడు.

కుసుమ చిత్రంగా అతడివంక చూసింది. అతణ్ని చూస్తూంటే ఆమెకిప్పుడు పరాయి మగవాడన్న తలపు కలగడంలేదు. త్రిమూర్తులకు వడ్డనచేసే అనసూయలా భావిస్తున్నదామె—విజయ్ గురించి.

"నువ్వు త్వరగా వెళ్ళి—నీ బీరువాలోంచీ—అన్నింట్లోకీ నీకు నచ్చిన మంచి బట్టలు వేసుకొని అప్పుడు నా దగ్గరగా—రా!" అన్నాడతను.

కుసుమ ఆశ్చర్యపడింది. కానీ అలాగే చేసింది.

విజయ్ ఆమె వంక క్షణంపాటు రెప్పవేయకుండా చూశాడు. లేత గులాబీరంగు చీర. అదే రంగు రవిక. చీర రంగు ఆమె వంటి రంగులో కలిసిపోయింది.

"నువ్విప్పుడే ఎంతో బాగున్నావు...." అన్నాడు అతడు.

కుసుమ అతడివంక ఇంకా ఆశ్చర్యంగా చూసింది.

వున్నట్టుండి విజయ్ ఓ వెర్రికేక పెట్టాడు.

"ఏమయింది?" అందామె కంగారుగా.

"నేను మారిపోయాను. నాలో మార్పు వచ్చింది. ఎంతో ఆరోగ్యకరమైన మార్పు. పరాయి స్త్రీని తల్లిగా భావించాలనుకునే మార్పు. అందమైన, ఆరోగ్యమైన నీవంటి యువతిని నగ్నంగా చూసినా చలించని మార్పు ....ఇప్పుడు నాకెంతో సంతోషంగా వుంది...."

"నువ్వేమంటున్నావో నాకర్థం కావడంలేదు...." అంది కుసుమ.

"నీ చేత దెబ్బతిని హాస్పిటల్లో చేరాక నాకు స్పృహ వచ్చినప్పట్నించీ నాలో యేదో మార్పు వచ్చినట్లు ఫీలయ్యాను. అందరూ అసాధారణమూ, అసంబద్ధమూ అని భావించే కోర్కెలు నన్ను వీడిపోయాయి. నువ్వు కొట్టిన దెబ్బ నాకు మేలుచేసింది. అయితే నాలోని మార్పు సుధీర్ కి తెలియదు. అతడు నీ మనసును తానే విధంగా మార్చినదీ నాకు చెప్పాడు.

అయితే నా ప్రవర్తన నాకు గుర్తుంది. నీ పట్ల నేనెలా ప్రవర్తించానో తల్చుకొని ఎంతో సిగ్గుపడ్డాను. సుధీర్ చెప్పింది విన్నాక అతడు చెప్పిందాంట్లో నిజమెంతుందో చూడాలనిపించింది. నామీద జాలితో నువ్వు నాకు సహకరించినా-నేనందుకు సిద్ధపడి వున్నానో లేదో పరీక్షించుకోవాలనిపించింది. అందుకే సుధీర్ చెప్పిన టైముకిప్పుడు వచ్చాను. నన్ను నేను పరీక్షించుకున్నాను. నాకిప్పుడెంతో సంతోషంగా వుంది...." అన్నాడు విజయ్.

అప్పుడు కుసుమకు కలిగిన మానసిక తృప్తి మాటల్లో

వర్ణించడం కష్టం.

అతడు మామూలు మనిషయ్యాడు. తన మూలంగానే మామూలు మనిషయ్యాడు. చెప్పాలంటే అతడిప్పుడెంతో వున్నత స్వభావుడు.

అతడిలోని ఈ మార్పుకు కారణమేమిటి?

తను ఇనుపగూటంతో అతడి తలమీద మోదింది. అదే అతడి మెదడును సరిచేసిందని విజయ్ అభిప్రాయం. అది నిజమా—లేక ....

అతడు అనుకున్నంత దుర్మార్గుడు కాదేమో! షవర్ క్రింద తను స్నానం చేయడం చూసి తృప్తి పొందాడేమో! అతడి మనసులోని కోరిక అంతవరకే వున్నదేమో .... అది తీరగానే అతడి మనసుకు తృప్తి కలిగి మెదడు సర్దుకున్నదేమో ....

ఏదియేమైనా అతడు తన కారణంగా మామూలు మనిషయ్యాడు.

"నేనిప్పుడిక్కడికెందుకొచ్చానో తెలుసా? తప్పును మనిషి బలంతో ఎదుర్కొనగలుగుతాడు. నీ చేతిలోని ఇనుపగూటం నీకు నా తప్పునణిచే బలాన్నిచ్చింది. కానీ యిప్పుడు సుధీర్ నా గురించి నీ భర్తను తప్పుదారి పట్టించాడు. అతణ్ని సరైన దారిలోకి మళ్ళించాలంటే నీ బలం చాలదు. అంటే యిప్పుడు నీ యింట్లో నీ భర్తే మరో విజయ్‌గా మారాడు. అతడిని సరైన దారిలోకి మళ్ళించే బలం నీకివ్వాల్సిన బాధ్యత నాది. నువ్వు నాకు చేసిన సాయానికి ప్రతిఫలముండాలి. అందుకే నేను నీకు లక్షరూపాయలిస్తున్నాను...." అన్నాడు విజయ్.

"ఎందుకు?" అంది కుసుమ తెల్లబోయి.

"మొత్తం జరిగిందంతా నిజాయితీతో నీ భర్తకు

చెప్పు. అతడు చేసిన ఒక్క తప్పునీ క్షమించు. నీ క్షమకు ఆనందపడి, నీ నిజాయితీని నమ్మడానికి-నీ వద్దున్న లక్ష రూపాయలూ నీ భర్తకు సహకరిస్తాయి. ఆ డబ్బు నీకు బలం...."

కుసుమకు జరుగుతున్నది కలో, నిజమో తెలియులేదు.

విజయ్ లేచి నిలబడి-"డబ్బు నీకు రేపు సుధీర్ అందే యేర్పాటు చేస్తాడు నీ పేరునే ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో. పది సంవత్సరాలదాకా వడ్డీ అనుభవించ డానికి తప్ప ఇతర హక్కులుండవు నీకు...." అన్నాడు.

"నువ్వు నిజంగా మంచివాడివి...." అంది కుసుమ.

"కాదు అల్పుడిని. కాళ్ళు కళ్ళకద్దుకోవలసిన దేవతను కామించాను. ఇప్పటికైనా ఆ తప్పు సవరించుకొంటాను. జరిగింది మరిచి నన్ను క్షమించు..." అంటూ అతడు వంగి ఆమె కాళ్ళు కళ్ళకద్దుకొని అక్కణ్ణించి వెళ్ళి పోయాడు.

కుసుమ మాత్రం చాలాసేపు అక్కడే నిలబడి పోయింది. ఆమెకెంత ఆలోచించినా విజయ్‌లో అల్పత్వం గోచరించడంలేదు. కానీ భర్త మాత్రం ఆమెకు అల్పుడి లాగే తోస్తున్నాడు...

—:అయిపోయింది:—